నేడు శునకాలకు ఉచిత స్టెరిలైజేషన్

దుండిగల్,సెప్టెంబర్ 22: డబ్ల్యూ హెచ్‌ఓ, బ్లూక్రాస్ సంస్థల సంయక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత స్టెరిలైజేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇప్పటికే స్టెరిలైజేషన్ అయిన డాగ్స్‌కి వ్యాక్సినేషన్ చేయడంతోపాటు స్టెరిలైజేషన్ కానీ డాగ్స్‌కి ఉచిత స్టెరిలైజేషన్(పిల్లలుపుట్టకుండా నియంత్రించడం)ని ర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అలరించిన 'శ్రీ కల్యాణం' నృత్య రూపకాలు

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, సెప్టెంబర్ 22 : మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం మహతి కళా సమితి గురువులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆయన శిష్య బృందం 'శ్రీ కల్యాణం' నిత్య రూపకాన్ని ప్రదర్శించారు. ప్రదర్శనల్లో వకుళ మాత, ఎరుకుల సాని, ఆకాశరాజు, పద్మావతి శ్రీనివాసుల కల్యాణం ఘట్టాలను ఆకట్టుకునే రీతిలో కళాకారులు సౌమ్య, నారాయణ మూర్తి, అక్షిత, పవిత్ర, శ్రావణి, సహస్ర, మనస్విని, దుర్గాభవానీ, మహతి, నేత్రలు ప్రదర్శించారు. ప్రదర్శనలకు నాట్య గురువులు రత్నశ్రీ, రుద్రవరం సుధాకర్, వాణి రమణ, ఉషారాణిలు ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- 'డబుల్' ఇండ్ల వద్ద మౌలిక వసతుల కల్పన
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులు

దుండిగల్, సెప్టెంబర్ 22 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డీ.పోచంపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యేను పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూంలు పొందిన లబ్ధిదారులు కొందరు ఇప్పటికే వారికి కేటాయించిన ఫ్లాట్లలో నివసిస్తున్నారని, అక్కడ మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవీన్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, ఉపాధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్రీనివాస్‌నగర్‌కు చెందిన స్ఫూర్తి ఉమెన్స్ గ్రూపు ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే వివేకానంద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పువ్వులను పూజించే ఏకైక సంస్కృతి ఒక్క తెలంగాణ ప్రాంతానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాఘవేందర్ రావు , స్ఫూర్తి ఉమెన్స్ గ్రూపు అధ్యక్షురాలు కొడారి రమాదేవి, శివకుమారి, ఉమాదేవి, గీత, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.



గణనాథుని శోభాయాత్రలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

మట్టి గణపతులనే పూజించి..పర్యావరణాన్ని పరిరక్షించాలి

దుండిగల్,సెప్టెంబర్ 22: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి శంభీపూర్‌లో గ్రామ యువజన విభాగం వారు ఏర్పాటు చేసిన గణనాథుని శోభాయాత్రలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువజన సభ్యులు నూతనంగా ఏర్పాటుచేసిన లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ..భావితరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తప్పకుండా మట్టి వినాయక ప్రతిమలనే పూజించి..పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. అందరికీ మంచి జరగాలని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉం డాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచితవైద్య శిబిరం.. మందుల పంపిణీ

దీప్తిశ్రీనగర్ కాలనీలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొండాపూర్, సెప్టెంబర్ 22 : చందానగర్ డివిజన్, దీప్తిశ్రీనగర్ కాలనీ పార్కులోని హెల్త్‌కేర్ సెంటర్‌లో ఆదివారం ఒమేగా హాస్పిటల్ సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిం చారు. ముఖ్యంగా మహిళలకు ప్యాప్సిమియర్, మోమోగ్రఫీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, యోగ, వ్యాయామం, పౌష్టికాహారాలతో మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని వైద్యులు తెలిపారు. పరీ క్షల అనంతరం అవసరమైన వైద్య చికిత్సలతో పాటు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, కాలనీ వాసులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు ..

కొంపల్లి నార్త్ ఎన్‌సీఎల్ కాలనీలో బీజేపీ సభ్యత్వ నమోదులో ఎంపీ ఈటల రాజేందర్, పార్టీ కుత్బుల్లాపూర్ కో-కన్వీనర్ శివాజీరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 : కొంపల్లిలో నార్త్ ఎన్‌సీఎల్ కాలనీలో బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కో-కన్వీనర్ శివాజీ రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ సభ్యత్వ నమోదు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా ప్ర ధాన కార్యదర్శి సతీశ్‌సాగర్, పార్టీ జిల్లా ఇన్‌చార్జి డా.మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, కొంపల్లి బీజేపీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధు, నాయకులు శంకర్‌నాయక్, అశోక్, రాజశేఖర్‌రెడ్డి, నర్సింహా, మహిళా మోర్చా నాయకులు పొత్తూరి మాధురి, దుర్గ , తదితరులు పాల్గొన్నారు.

చెత్తాచెదారం, పిచ్చిమొక్కల తొలగింపు

డీ.పోచంపల్లిలోని చింతలకుంట చెరువువద్ద రోడ్లను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

దుండిగల్, సెప్టెంబర్ 22: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు, కుంటలు, బతుకమ్మ ఘాట్‌లు, కాలువల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను శుభ్రం చేయడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పిచ్చిమొక్కలను తొలగించారు. అదే విధంగా ఇటీవల ఘననాథుల విగ్రహాలను పలుచెరువుల్లో నిమజ్జనం చేసిన నేపథ్యంలో చెరువుల్లోని గణపతి ప్రతిమల అవశేషాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ సాత్విక్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్, జవాన్లు సురేందర్, నర్సింహా, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

మేడ్చల్, సెప్టెంబరు 22 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు తెలంగాణ టుడే, నమస్తే తెలంగాణతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు రిఫ్లెక్షన్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ రమణ ముప్పాల ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సు ఉద యం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు.

పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలి

మాదాపూర్, సెప్టెంబర్ 22: బీజేపీని బలోపేతం చేసేందుకు యువత ముందుకు రావాలని మాదాపూర్ డివిజన్ సభ్యత్వ న మోదు ఇన్‌చార్జి రాధాకృష్ణ యాదవ్ అన్నా రు. ఆదివారం డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ టెంపుల్ పార్కులో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఆయన మా ట్లాడుతూ ... పార్టీ శ్రేణులకు బీజేపీ యొక్క గొప్పతనాన్ని, ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వ ప్రతిభను గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సహ ఇన్‌చార్జి వేణుగోపాల్‌రెడ్డి , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

29న ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష

మేడ్చల్ కలెక్టరేట్: జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఈనెల 29న ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించే నిరసన దీక్ష ను విజయవం తం చేయాలని నిరసన దీక్ష సన్నాహక కమిటీ సభ్యులు పద్మాచారి కోరారు. దమ్మాయిగూడలో ఆదివారం నిరసన దీక్షకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. దీక్షకు అధిక సంఖ్యలో ప్రజ లు తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో మాధవీనగర్ కాలనీవాసులు

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా..

ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

మియాపూర్ , సెప్టెంబర్ 22: పదవుల పరంగా ఏ స్థాయిలో ఉన్నప్పటికీ కాలనీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. కాలనీల సంపూర్ణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆల్విన్ కాలనీ డివిజన్, మాధవీ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ స్థానికులు ఆదివారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి వినతి సమర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే కాలనీల్లో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. త్వరలోనే కాలనీ వాసులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామన్నారు. కాలనీలో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, పరిశుభ్రమైన తాగునీరు, విద్యుత్, కమ్యూనిటీహాల్ సహా ఇతర అన్ని మౌలిక వసతులను మరింతగా విస్తరిస్తామని పేర్కొన్నారు. ఎటువంటి అవసరాలున్నా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని, అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు మధుసూదన్‌రెడ్డి, రఘు కుమార్, చిన్నారెడ్డి, కార్తిక్, అనిల్‌కుమార్ , రాంమోహన్ రావు, మురళి, ఆంజనేయులు పాల్గొన్నారు.

- పీఏసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీని నియోజకవర్గంలోని పలు డివిజన్‌లకు చెందిన ప్రజలు, కాలనీ సంఘాల ప్రతినిధులు, పార్టీ నేతలు ఆదివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన పూజల్లో పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ , తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఎమ్మెల్యే మాగంటితో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, నేతలు

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 22 : నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ పేర్కొన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్ కూడలిలో 8 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధితో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నానని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చోటు, బషీర్, వినోద్, కె.నాగరాజు, రాకేశ్, అరుణ్, వెంకటేశ్‌గౌడ్, ధనుజ,అహ్మద్,వాజిద్, సురేం దర్, అర్షద్, ఘని, రమేశ్, లక్ష్మయ్య, ప్రవంతి, బేగం,రమక్క, మల్లేశ్, బసప్ప, శ్రీను, ఫ్రాం క్లిన్ పాల్గొన్నారు.

వీకర్‌సెక్షన్ కాలనీలో..

ఎర్రగడ్డ : సీఎం సహాయ నిధి నుంచి బోరబండ డివిజన్‌కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అందజేశారు. డివిజన్‌లోని వీకర్‌సెక్షన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేశానన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఎంతో ఆదరణ పొందాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, నాయకులు విజయకుమార్, ఏడీ మధు, యూసుఫ్, బాబూరావు, గౌస్, ఫయాజ్‌ఖాన్, దేవమణి, మేరి, అజయ్, రమేశ్‌యాదవ్, లడ్డు, రమేశ్ నాయక్, బాబూనాయక్, వసంత రావు, వెంకటాద్రి, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి వైద్యశిబిరం..అభినందనీయం

- ఏసీసీ శ్రీనివాస్‌రావు

వైద్య శిబిరంలో వైద్యులను సన్మానిస్తున్న కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ/అల్లాపూర్, సెప్టెంబర్ 22 : కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పనిచేసే పోలీసు సిబ్బంది కోసం వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి రామ్‌దేవ్‌రావు వైద్యశాల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం నిర్వహించిన వైద్యశిబిరాన్ని వైద్యశాల మెడికల్ డైరెక్టర్ కమలాకర్‌తో కలిసి ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు చేస్తున్న కృషి గొప్పదని, నిత్యం సవాళ్ల మధ్య సేవలందిస్తున్న పోలీసులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ముందుస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, అల్లాపూర్, బాచుపల్లి, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు, కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బందికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సీఐలు ముత్తు, వెంకటేశ్వర్‌రావు, ఉపేందర్‌రావు, వెంకట్‌రెడ్డి, క్రాంతికుమార్, శ్రీనివాసులు, నవీన్‌కుమార్, మల్లేశ్‌లు, వైద్యశాల సీఈవో యోబు, డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

'వీఆర్ఎస్'లో సీబీఎస్ఈ ఖోఖో టోర్నమెంట్ ప్రారంభం

క్రీడాపోటీల ప్రారంభోత్సవం సందర్భంగా బెలూన్‌లు ఎగురవేస్తున్న అతిథులు, పాఠశాల యాజమాన్యం

దుండిగల్, సెప్టెంబర్ 22: బాచుపల్లి వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి స్కూల్‌లో సీబీఎస్ఈ ఖోఖో టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 200 సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలల నుంచి సుమారు 5,500 క్రీడాకారులు అండర్ 14,అండర్ 17,అండర్ 19 బాలురు, బాలికలు విభాగాల్లో పోటీ పడనున్న ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 25 వరకు జరుగుతుందని వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి ట్రస్టీ సభ్యులు వల్లూరుపల్లి రాజా రామ్మోహన్‌రావు తెలిపారు. ఈ క్రీడా కార్యక్రమానికి బాలానగర్ జోన్ అదనపు పోలీస్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ, సైబరాబాద్ బాలానగర్ జోన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ హనుమంతరావు, ఆసియా ఖోఖో బంగారు పతక విజేత ప్రమోద్ రాథోడ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి ట్రస్టీ సభ్యులు వల్లూరుపల్లి రాజశేఖర్, డాక్టర్ వల్లూరుపల్లి గీత, వల్లూరుపల్లి రాజ్‌కుమార్, వల్లూరుపల్లి రమణ పాల్గొన్నారు.

అంతకు ముందు పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ల మార్చ్‌పాస్ట్, ఒలింపిక్ టార్చ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వీరిలో వేదకృతి, నిషిత, విభవ్, దర్శన్, క్యాడెట్ ధీరజ్‌లు ఉన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ కొడాలి విజయరాణి, కస్టర్-7, ఖో ఖో మీట్ 2024-25ను అధికారికంగా ప్రకటించారు.

అర్హులైన జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టాలి

సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టు సంఘం నేతలు

దుండిగల్, సెప్టెంబర్ 22: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయింపు కోసం యూనియన్ పకడ్బందీగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సూరారం వీఐపీ ఫంక్షన్ హాల్‌లో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న వారం రోజుల్లో ప్రాంతాలవారీగా సమావేశాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియను చేపట్టాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైందని స్పష్టం చేశారు. జిల్లాలో సేకరిస్తున్నటువంటి జర్నలిస్టుల వివరాలను మీడియా అకాడమీకి అందజేస్తామని తెలిపారు. వచ్చే నెలలో తలపెట్టిన ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి, కోశాధికారి భిక్షపతి, ఆయా ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌లో వృద్ధులు చేరండి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 22: ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజనలో వృద్ధులు చేరాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదలు వైద్య ఖర్చుల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం ఉపయోగ పడుతుందనారు.వైద్య పరీక్షలు, చికిత్స, మెడికల్ ఇంప్లాంటేషన్, ఆహారం, నాన్-ఇంటెన్సివ్, ఇంటెన్సివ్ కేర్ సేవవు, రోగనిర్ధారణ పరీక్షలను ఆయుష్మాన్ భారత్ ద్వారా పొందవచ్చన్నారు. 70సంవత్సరాల వయసు గతవారికి రూ.5లక్షల ఆరోగ్య బీమా కవరేజీ లభిస్తుందని అన్నారు. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న సీనియర్ సిటిజన్లకు కూడా ఈ స్కీమ్‌ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. వివరాలకు ఫోన్ నం: 9133999 507, 9154959927, 91 5495 9928లో సంప్రదించాలన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 22 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) ఈ కింది విధంగా ఉన్నాయి.

టమాట కిలో రూ.35, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 28, బజ్జి మిర్చి 65, కాకరకాయ 48, బీరకాయ 50, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 70, క్యారెట్ 45, కాలీ ఫ్లవర్ 28, దొండ 45, చిక్కుడు 80, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 70, ఆలుగడ్డ 38, కీరా 28, దోసకాయ 18, సొరకాయ 17, పొట్లకాయ (1) 18, కందగడ్డ 55, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 54, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 39, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 45, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 6 నుంచి 8, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 380, చింతపండు 140, కరివేపాకు 60గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ తెలిపారు.

మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్

మాదాపూర్, సెప్టెంబర్ 22: మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించి.. తమ కాళ్లపై తాము నిలబడాలని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. చందానగర్ హుడా కాలనీలో హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద హుడా కాలనీలో నివాసం ఉంటున్న వాచ్‌మన్ పనులు చేస్తున్న 3 కుటుంబాలకు హోప్ ఫౌండేషన్ చైర్మన్ సభ్యులతో కలిసి ఆదివారం కుట్టు మిషన్‌లను అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ... మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలన్నారు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలన్నారు. స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ ఇప్పటి వరకు వందలాది మంది మహిళల కు కుట్టు మిషన్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.